International Journal of Research in Social Sciences And Humanities http://www.ijrssh.com

(IJRSSH) 2012, Vol. No. 2, Issue No. II, Apr-Jun ISSN: 2249-4642

# ఆళ్వారు స్వామి 'ప్రజల మనిషి' నవల - సామాజిక జీవిత చిత్రణ

# ALVARU SWAMY'S NOVEL 'PRAJALA MANISH' - A PORTRAYAL OF SOCIAL LIFE

జి.సుకన్య, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ సిటి కళాశాల, హైదరాబాద్.

**G.Sukanya**

*Lecturer in Telugu, Government City College, Hyderabad.*

## ABSTRACT

*Compared to British India, the Nizam state was significantly underdeveloped. Under the Nizam dynasty's rule, the people of this state were lagging behind in all aspects when compared to their Telugu-speaking neighbors. The reasons for this disparity include the educational system, social reforms, railway policies, and postal services introduced during British rule. Although these were implemented for the benefit of the British, they greatly awakened the Telugu populace in British India. In contrast, the Telangana region within the Nizam state was entrenched in feudal systems, jagirdari systems, oppressive landlords, forced labor, monarchy, rigid land ownership systems, heavy taxation, illiteracy, suppression, and outright exploitation. Therefore, several events opposing the Nizam's autocratic rule, as well as the oppression by landlords and feudal lords, inspired many literary works. One such work is Prajala Manishi (The People's Man). The main purpose of this document is to shed light on the living conditions of the people under Nizam rule, the oppressive feudal systems, and the state of public awareness during that period.*

## సంక్షిప్తి:

బ్రిటిష ఇండియాతో పోలిస్తే నిజాం రాష్ట్రం చాలా వెనుకబడిన ప్రాంతం. నిజాం వంశ పరిపాలనలో ఈ రాష్ట్రంలోని ప్రజలు పక్కనున్న తెలుగు సోదరుల కన్నా అన్ని విధాలా వెనకంజలో ఉన్నారు. కారణం బ్రిటిష్ పాలనలో ప్రవేశపెట్టిన విద్యావిధానం, సాంఘీక సంస్కరణలు, రైల్వే విధానం, తంతి తపాల మొదలైనవి. ఇవిబ్రిటిష్ వారి ఉపయోగం కోసమే ఏర్పరచుకున్నా,బ్రిటిష్ ఇండియాలో తెలుగు ప్రజలను ఎంతో చైతన్యం చేసినాయి. నిజాం రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ప్రాంతంలో ఫ్యూడల్ వ్యవస్థ, జాగిర్దారి వ్యవస్థ, దొరలు, పెత్తందార్లు, వెట్టి చాకిరి, రాచరికం,కరుడుగట్టిన భూస్వామ్యవిధానం, పన్నుల భారం, అవిద్య, అణచివేత పత్యక్ష దోపిడి మొదలైనవి కొనసాగాయి. అందుకే నిజాం నిరంకుశ పాలనకు దొరల, పెత్తందార్ల దౌర్జన్యానికి వ్యతిరేకంగా అనేక సంఘటనలు వాటిని ఆధారం చేసుకుని ఎన్నో రచనలు వెలువడ్డాయి. ఈ కోవకు చెందిన రచనే ప్రజల మనిషి. ఇలా నిజాం పాలనలో ఉన్న ప్రజల జీవన విధానం, దొరల పెత్తందారి తనం, ప్రజా చైతన్యం ఎలా ఉందో తెలియజేయడమే ఈ పత్ర ప్రధాన ఉద్దేశ్యం.

IJRSSH

## రచయిత పరిచయం :

తెలంగాణ వైతాళికుడు వట్టికోట ఆళ్వార్ స్వామి. ఈయన నల్లగొండ జిల్లా నకెరికల్ దగ్గర మాధవరం గ్రామంలో శ్రీ వైష్ణవ కుటుంబంలో సింహాద్రమ్మ, రామచంద్రాచార్యులు దంపతులకు నవంబర్ ఒకటి, 1915 సంవత్సరంలో జన్మించారు. తన చిన్న తనంలోనే (1926) తండ్రిని కోల్పోయాడు ఆళ్వారు స్వామి. అప్పటి నుండి తన గురువైన సీతారామారావు అనే ఉపాధ్యాయుడి దగ్గర వంటమనిషి గా చేరి అక్కడే విద్యా బుద్ధులు నేర్చుకున్నాడు. తర్వాత అక్కడి నుండి తన గురువుతో నకేరికల్ కు చేరి కొంత కాలం జీవనం చేసి, అక్కడి నుండి విజయవాడలో తన గురువుల బంధువుల దగ్గర వంట మనిషితో పాటు హెూటల్ మనిషిగా జీవనం సాగించి అక్కడి నుండి తన విధి విధానాలను చూసి మిత్రుల ప్రోత్సాహంతో గోల్కొండ పత్రికలో ప్రూఫ్ రీడర్ గా పనిచేశాడు. జీవిత భాగస్వామి కోసం యశోదమ్మను వివాహమాడి, ఒక కూతురు, ముగ్గురు కుమారులకు తండ్రి అయ్యాడు. అందులో కేవలం ఒక్క కుమారుడు మాత్రమే బ్రతికాడు అతనే శ్రీనివాసులు. ఆళ్వారు స్వామి నిత్యం ప్రజాసంక్షేమం కోసమే నిరంతరం తపన పడేవాడు. అందుకే అనేక బాధలతో పాటు తోటి వారి భాదలను తన రచనా వస్తువులుగా ఎన్నుకొని అనేక రచనలు చేశాడు.

వట్టికోట ఆళ్వార్ స్వామి ప్రజల మనిషి నవలను మొదటగా జనవరి 1955 సంవత్సరంలో (దేశోద్ధారక గ్రంథమాల) ముద్రణ చేశారు. అయితే ఈ నవల ఇప్పటి వరకు దాదాపు ఐదు ముద్రణలు జరిగాయి. 2004 లో ఈ గ్రంథానికి ముందుమాట దాశరథి రంగాచార్యులు 'ఉద్యమ ప్రాణి' అనే పేరుతో రాస్తూ ప్రజలమనిషి 1938కి పూర్వపు ప్రజా జీవితం అన్నారు. (పుట.iv).ఈ నవల మొదటి ప్రచురణ 1955 లో జరిగింది. ఈయన రచన మొదలుపెట్టి రెండు మూడు సంవత్సరాలైనా అయుండవచ్చు. అంటే 1952 నుండి 1955 వరకు. అయితే రంగాచార్యులు 1948లో పోలీసు చర్య తర్వాత తెలుగుదనం పెల్లుబికింది అంటూ " ప్రజల మనిషి సుమారు ఆళ్వారు ఆత్మకథ "అన్నారు (పుట.iv). 1955 లో ప్రచురితమైన ఈనవలను మనం జాగ్రత్తగా గమనిస్తే దీనికి 5 సంవత్సరాల ముందున్న జీవితాన్ని మనకు చూపించినట్లు కన్పిస్తుంది. అంటే అప్పటి బ్రిటిష్ పాలన అనంతరం స్వతంత్ర్యంపొందిన తర్వాత నిజాం ప్రభుత్వం నుండి నాటి ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను నాటి జీవన విధానం ఆళ్వారు స్వామి ప్రజల మనిషి నవలలో చూపించినట్లు కన్పిస్తుంది.

## కుటుంబ వ్యవస్థ :

రఘునాధాచార్యులు వెష్ణవ కులానికి చెందిన ఒక సాంప్రదాయ యజమాని. భార్య అండాళమ్మ. వీరికి ఇద్దరు కొడుకులు మొదటివాడు వెంకటాచార్యులు, రెండవ వాడు కంఠీరావం. రఘునాధాచార్యులు పురోహితుడు కొంత కాలానికి దివంగతుడైతాడు. వెంకటాచార్యులు మొదటి కుమారుడు కాబట్టి ఆ ఊరి అనగా దిబ్బగూడెం గ్రామ పెద్ద రామ భూపాల్ రావ్ వద్ద కొన్ని పనుల వద్ద పర్యవేక్షణాదికారిగా ఉంటాడు. రామ భూపాల్ రావుకు ఆస్తి పాస్తులు ఎక్కువే. అయినా అతనికి తన చుట్టు పక్కల ఉన్న భూములను లాక్కుంటు ప్రజలను ఎంతో మోసం చేస్తాడు. ఇతనికి తోడు వెంకటాచార్యులు సహాయంగా ఉంటాడు. ఇవన్నీ కంఠీరావానికి నచ్చవు. కంఠీరావం వెంకటాచార్యులు అన్నదమ్ములే అయినా చిన్నప్పటి నుండే చిన్న చిన్న తగాదాల వల్ల ఒకరినొకరు మాట్లాడుకోరు. అయితే ఈ నవలలో వారి పాత్రలు చాలా గమ్మత్తైనవి ఇందులో వెంకటాచార్యులు తెలియకుండానే

మోసానికి పాల్పడుతూ ఉంటాడు. కంఠీరావం మాత్రం మాటంటే పడని వాడు, అన్యాయాన్ని తీవ్రంగా ఎదురించి నలుగురి కోసం ఆలోచించేవాడు. ఇతనికి భిన్న మైన ఆలోచన ఉన్న వ్యక్తి వెంకటాచారి. ఒకరు అన్యాయానికి పాల్పడితే మరొకరు అనునిత్యం న్యాయం కోసం పోరాడి జైలుకు సైతం వెళ్ళే రకం ఇంకొకరు. ఇలా ఒకే కుటుంబంలో భిన్న వైరుధ్యాలు. ఒకరు సంప్రదాయాన్ని పెంచి పోషిస్తే మరొకరు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి కాలానుగుణంగా సంస్కృతి సంప్రదాయాలు మారుతాయని చెప్పే వ్యక్తి మరొకరు. వారిద్దరి మధ్య అండాలమ్మ (తల్లి) ఎవరిని ఏమన్నా ఇద్దరు రెండు కండ్లలాంటి వారని సమానంగా చూస్తుంది.కంఠీరావం ప్రజా చైతన్యం కోసం గ్రంథాలయోద్యమం లాంటివి చేస్తే వెంకటాచార్యులు అక్రమ భూమి కాజేయుకు రామభూపాల్ రావు తో కలిసి తప్పుడు సాక్షం చెప్పి జైలుకు వెళతాడు.

అత్యంత మధ్య తరగతి కుటుంబం కొమురయ్యది. కొమురయ్య తండ్రి కోటయ్య. కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత భూమిని సాగు చేస్తాడు. కొంత కాలానికి కొమురయ్య తన తండ్రి కొటయ్య చనిపోతాడు. ఆ భూమిని కొమురయ్య సాగు చేస్తాడు. కొంత కాలానికి రామ భూపాల్ రావు ఆ భూమిని కబ్జా చేస్తే కొమురయ్య అతని కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటాడు. తర్వాత భూమిని కోల్పోయి తన కుటుంబానికి దూరం గా కొన్ని రోజులు జైలు పాలుకావడం తిరిగి సమాజ శ్రేయస్సుకోసం కంఠీరావం తో పాటుపడతాడు. ఇలా ఒక మధ్య తరగతి కుటుంబం పడే అవస్థను రచయిత చాలా చక్కగా చిత్రించారు.

## దళితుల స్థితిగతులు :

ఈ సమాజం ఉద్భవించినప్పటి నుంచి దళిత దళితేతర అనే భేదాభిప్రాయాలు ఉన్నాయి. దళిత అనే పదమే అనేక విధాలుగా ప్రయోగించబడింది. దళితుల్లో ఎన్ని రకాల మనుష్యుల ఉన్నరోదళిత అనే పదం కూడా అన్ని రకాలుగా ప్రయోగించబడింది. అస్పృశ్యులు, దళితులు, చండాలులు, హరిజనులు, మ్లేచులు మొదలగు అనే పదాలతో దళితులను పిలుస్తారు. అయితే స్వతంత్ర్యోద్యమానికి దళితుల స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో ప్రజల మనిషి ద్వారా తెలుసుకోవచ్చును. ముఖ్యంగా ఈ రచనా కాలం నాటికి అంటరాని తనం విపరీతంగా ఉంది. దేవాలయ ప్రవేశం గాని, విద్యా ఉద్యోగ అవకాశాలు గాని దళితులు ఎరుగరు. కాబట్టి ఈ రచనా కాలం నాటికి అనగా 1950 కి ముందు మత మార్పిడులు కూడా ప్రధానంగా జరిగాయి. దళితులను ఎవ్వరు దగ్గరికి పిలిచి ఆహ్వానిస్తే వారితో వెళ్ళిపోయేవారు. అయితే ప్రజల మనిషి నవలలో మతమార్పిడి చాలా స్పష్టంగా కన్పిస్తుంది. ‘‘ మీరు మహ్మదీయుల్లో కలిస్తే మీ కష్టాలు పోతాయి. మీరంతా మహ్మదీయులలో సరిసమానంగా విద్యా, ఉద్యోగాలు పొందవచ్చు. హిందువుల దేవాలయాలలోకి వెళ్ళలేని వారు ఊరి చేదబావుల వద్దకి పోజాలని వారు స్వేచ్ఛగా మజీద్ లోకి వెళ్లవచ్చును. దేశముకులు, పటేలు, పట్వారీలు ఏవిధమైన కష్టాలు పెట్టినా మేము చేస్తాము. మీ ఆడవాండ్లకు, మీకు ఇవ్వాలని బట్టలు కూడా తెచ్చాము ’’ అంటారు (పుట.72) ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి. దళితులు హిందూ మతంలో ఎంత వేదనకు గురైతే మత మార్పిడికి సిద్ధపడి ఉండాలి. దళితులను మాతోటి హిందువులు, సోదరులు అని అంటూనే ప్రతి విషయంలో చిన్న చూపు చూసి అనేక చిత్రహింసలకు గురిచేసి ఊరి చివరలో నివాసం ఉండేట్లు చేశారు. దాంతో పాటు ఆ ఊరికి ఎలాంటి ప్రమాదం వాటిల్లినా మొదట ప్రమాదానికి గురయ్యేది దళితులే అని, ఊరి రక్షణకు కూడా పనికి వస్తారనే నెపంతో వారిని ఊరి చివరలో నెట్టి వేశారు హిందు మతస్తులు. కంఠీరావం సమాజంలో తాను పాత్రుడై న్యాయం కోసం పోరాడుతూ సమాజంలో మనుష్యులందరూ సమానమే అని వివిధ కులాల మిత్రులతో కలిసి

IJRSSH

(IJRSSH) 2012, Vol. No. 2, Issue No. II, Apr-Jun ISSN: 2249-4642

ఉంటూ, మన కుటుంబం అందరం కలిసి మెలిసి ఉందామని తన తల్లితో చెపితే అప్పుడు కంఠీరావం తల్లి *“ కులం, జాతి ఆచారం లేని మీ మాదిగల గుంపులో మమ్మెందుకు ఈడుస్తవు ”* *అని అంటుంది.* (పుట. 150) అంటే ఇక్కడ కులం, జాతి అనే భేదాలు ఏర్పరిచింది ఎవరూ ? ఎవరు ఎవర్ని తాకరు. ఎవరు ఎవర్ని హీనంగా చూస్తారు. సమాజంలో ప్రతి మనిషికి అన్ని కులాల వారితో ఏదో ఒక పని ఉంటుంది. మాదిగ ఇతర దళిత కుటుంబాలు లేకుంటే ఉన్నత వర్గాల కుటుంబాలలో వారి వ్యవసాయ పనులు, ఇంటి పనులు చేసుకోగలరా? అంటే ఇంట్లో ఉండి ఏపనులు చేయడానికి చాతగాని వారికి సైతం మాదిగలంటే ఎంత దురాభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే ఈ రచనా కాలం నాటికి కులవ్యవస్థ ఎంత పాతుకుపోయి ఉందో అర్థం చేసుకోవచ్చు.

## స్త్రీ చైతన్యం :

పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ అబల గానే జీవనం సాగిస్తుంది. పురుషాదిపత్య సమాజం స్త్రీని కేవలం వంటింటికి మాత్రమే పరిమితం చేసి పురుషునికి అణిగి మనిగి ఉండాలనే నియమం ఏర్పాటుచేశారు. ముఖ్యంగా ఈ ఆచారం అగ్రవర్ణ స్త్రీలలో ఎక్కువగా ఉంది. అగ్రవర్ణేతర స్త్రీలలో లేదని కాదుగాని కొంత తక్కువ. ఎందుకంటే దళిత కుటుంబాల్లో స్త్రీ, పురుషుడు ఇద్దరు కలిసి పని చేస్తేనే జీవనం గడుస్తుంది. పని విషయంలో సమానత్వం ఉన్నా ఇతర విషయాల్లో పురుషుడిది కొంత ఆదిపత్యం కొనసాగుతుంది అయితే ఈ నవల రచనా కాలానికి స్త్రీ కొంత అణిచి వేతకు గురవుతూ అగ్రవర్ణ ఆదిపత్యాలకు తలొగ్గవలసిన స్థితి ఉండేది. అయితే ఎవరికైనా ఆపద ఉన్నప్పుడే తిరుగుబాటు మొదలవుతుందనేది కాదనలేని సత్యం. ఇది ఇంతకు ముందు స్త్రీ చరిత్ర చూస్తే కనబడుతుంది. చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, సావిత్రి బాయి పూలే మొదలైన వారు. అయితే ఈ నవలలో రామ్ భూపాల్ రావ్ ఆదిపత్యం కొనసాగుతుంది. అన్యాయంగా అణగారిన వర్గాల నుండి భూమిని లాక్కోవడం జరుగుతుంది. ఇతరుల భూమిని తన పేరున పట్టా చేసుకుంటాడు. ఇట్లాంటి క్రమంలోనే కొమురయ్య అనే అతని భూమిని రామ భూపాల్ రావు కబ్జా చేసుకొని తన కూలీలనూ తన పాలేర్లను పంపించి కొమురయ్య భూమిలో దున్నిస్తుంటాడు. వారికి సూపర్ వైజర్ గా హైదరాలి ఉంటాడు అయితే ఉదయాన్నే ఇంటివద్ద తిని తయారై తన చేనుకు బయలుదేరుతాడు కొమురయ్య. అక్కడికి వెళ్ళిన తర్వాత తన భూమిలో రామ భూపాల్ రావు అరకలు దున్నుతుంటాయి. అది చూసిన కొమురయ్య ఏం చేయ్యలేని పరిస్థితిలో స్తబ్దంగా నిలబడి దొర తన భూమిని ఆక్రమించుకుంటున్నాడని తెలుసుకొని అక్కడి వారితో ఇక వాదించకుండా వెంటనే తిరిగి ఇంటికి వచ్చి తన తల్లికి విషయం చెప్పి రామభూపాల్ రావు దగ్గరికి వెళ్తాడు. ఇది జీర్ణించుకొని తన తల్లి అన్నమ్మ మనుమన్ని సంకనేసుకొని తన చేను వద్దకు వెలుతుంది. అప్పుడు కొంత మంది రామ భూపాల్ రావు పాలేర్లు తన చేనులో అరక దున్నడం చూసి, వెంటనే అన్నమ్మ అరకలకు అడ్డంగా కూర్చొని తన చేన్లో మీరెట్ల దున్నుతారని ఎదురుతిరుగుతుంది. వెంటనే హైదరాలి కలుగ జేసుకొని ఆమెను బెదిరించే ప్రయత్నం చేస్తాడు. అయినా అన్నమ్మ *“ ఇక దున్నండి నా ప్రాణం పొయినామానె. ఇప్పుడు భూమి గుంజుకున్నరు రేపు మెడ పిసికేస్తరు. ఎట్లయినా మావి కుక్క బతుకులే ఎప్పుడో చచ్చేది ఇప్పుడే చస్తా అంటూ ఒక అరకను విడవబోయింది.”* (పుట. 42) తను కష్టించి సంపాదించుకొన్న భూమిని లాక్కునే సరికి తట్టుకోలేక పోయింది అన్నమ్మ. ఎందుకంటే తనకు ఆ భూమి లేకపోతే కుటుంబం గడవదు. కుటుంబం గడవకపోతే భూమిపై బతికినా చచ్చిన శవంతో సమానం. అందుకే తాను ఇంత దైర్యం చేసి ఎదురుతిరుగతుంది.

IJRSSH

**గ్రంథాలయోద్యమం :**

గ్రంథాలయాలే మనుష్యులను చైతన్యవంతం చేస్తాయి అనే భావం కల్గిన వ్యక్తి కంఠీరావం. ఎందుకంటే తాను తన గ్రామం నుండి వెళ్ళిపోయి నిజామాబాదు వెళ్ళినప్పుడు పరంధామయ్య సహాయంతో గ్రంథాలయాన్ని చూసి అక్కడున్న చిత్రపటాలు (జాతీయోద్యమంలో పాల్గొన్న వారి చిత్రపటాలు) చూసి చాలా ఆనందానికి గురవుతాడు. దానికి తోడు అక్కడి గ్రంథాలయంలో తనకు నచ్చిన ప్రేరణ కల్గించిన పుస్తకం గాంధీజీ ఆత్మకథ (సత్యశోధన). గాంధీజీ ఆత్మకథను చదివి ఎంతో ఉత్తేజితుడవుతాడు. గాంధీజీఆత్మకథ ప్రేరణతోనే ఎన్నో సామాజిక ఉద్యమాలు చేయుటకు పూనుకుంటాడు. గాంధీజీ జాతీయోద్యమ ప్రేరణ వల్లే కంఠీరావం గ్రంథాలయోద్యమానికి కృషి చేస్తాడు. గ్రంథాలయోద్యమంలో వట్టికోట ఆళ్వారు స్వామి తాను నిజ జీవితంలో కూడా కొంత కృషి చేశాడు. సికింద్రాబాదులోని మారేడు పల్లి లో తాను "దేశోద్ధారక గ్రంథమాల" అనే పేరుతో గ్రంథాలయాన్ని కూడా స్థాపించాడు. అప్పటికే తెలంగాణ ప్రాంతంలో 1901లో హైదరాబాదులో శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం. 1904లో హన్మకొండలో రాజరాజనరేంద్రాంధ్ర భాషా నిలయం. 1913లో వరంగల్లులో శబ్దానుశాసన గ్రంథాలయం. 1920లో వరంగల్లు జిల్లా మడికొండలో ప్రతాపరుద్రాంధ్ర గ్రంథాలయాలు, సికింద్రాబాదులో ఆంధ్ర సంవర్ధిని గ్రంథాలయం, నల్గొండలో ఆంధ్ర సరస్వతి గ్రంథ్రాలయం వంటివి ఏర్పడినాయి. వీటి ప్రేరణతోనే గ్రంథాలయోద్యమం వల్ల 110 గ్రంథాలయాలు ఏర్పడినాయి. ఈ క్రమంలోనే వట్టికొట దేశోద్ధారక గ్రంథమాలను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజల మనిషి నవలలో కంఠీరావం పాత్ర చూస్తే తన పాత్రగానే అర్థమవుతుంది. తన అనుభవాన్నే ఈ నవలలో కల్పించినట్లుగా అర్థమవుతుంది.కావున దీన్ని ఆత్మకథాత్మక నవలగా చెప్పవచ్చు. అందుకే దాశరధి రంగాచార్యులు ఈ నవలను ముందుమాటలో సుమారు ఆళ్వార్ ఆత్మకథ అన్నారు.

అయితే ఈ నవలలో కంఠీరావం గ్రంథాలయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకవుతాడు. అన్ని వర్గాల, అన్ని కులాల యువకులను, ప్రజలను చైతన్యపరుచుటకు గ్రంథాలయ వారోత్సవం జరపాలని నిర్ణయిస్తాడు.హైదరాబాదులో ఉన్న శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం, రెడ్డి హాస్టల్ గ్రంథాలయం, వంటి మొదలైన గ్రంథాలయాలను చూసి ప్రేరణ పొంది గ్రంథాలయోద్యమం చేయుటకు చురుకుగా ముందుండి ఉద్యమిస్తాడు. ప్రతి ఉద్యమంలోనూ మితవాదులు, అతివాదులు ఉంటూనే ఉంటారు. నిజాం రాష్ట్రంలో గ్రంథాలయోద్యమంలో కూడా ఈ రెండు దోరణులున్నట్లు మనకీ నవల ద్వారా అర్థమవుతుంది. నాటి పరిస్థితులకు సభా అనుమతికై 53వ గస్తి ప్రకారం ప్రభుత్వానికి విజ్ఞప్తి పెడుతాడు. కాని చాలా రోజులకు అనుమతి కోసం తిరుగుతాడు. తర్వాత కొన్ని రోజులకు లేఖ వస్తుంది. *"గ్రంథాలయ సభానుమతికై సబాద్యక్షుణ్ణి ఉపన్యాసములు, మరియు సభలో ఉపన్యసించువారికి సభకు వచ్చే సందేశములు సారాంశములు ముందుగా ప్రభుత్వానికి వ్రాసి పంపవలెయును."(పుట.66)*అని ప్రభుత్వం సభానిర్వాహణకు నియమాలు చెపితేఅందుకు కంఠీరావం తగిన విధంగా ప్రభుత్వానికి సమాధానం ఇచ్చి సభ నిర్వహిస్తాడు. సభ మానుకొన్నామని తీర్మానం చేయడానికి సభను మించిన సభ జరిపి రాజకీయాలు గాని రాజకీయాలు మాట్లాడారు కంఠీరావం, అధ్యక్షులు ఈ సన్నివేశంలో ముసలి వకీలు ద్వారా గ్రంథాలయోద్యమంలోని మితవాదుల్ని, కంఠీరావం అధ్యక్షులు జగపతి రెడ్డి ద్వారా గ్రంథాలయోద్యమంలోని అతివాదుల్ని కళ్లకు కట్టినట్లు చిత్రించాడు రచయిత.మొత్తానికి తాను అనుకున్నది ఆ సభలో సాధిస్తాడు. ప్రజలను ఎంతో చైతన్యవంతం చేసే ఉపన్యాసం ఇచ్చి ఆ నాటి సామాజిక పరిస్థితులను తెలుపుతూ, మత మార్పిడులు దొరల పెత్తనం, వంటి

(IJRSSH) 2012, Vol. No. 2, Issue No. II, Apr-Jun **ISSN: 2249-4642**

అనేక విషయాలు చెప్పి మొత్తానికి అక్కడికి వచ్చిన అన్ని కులాల, వర్గాల ప్రజలకు ఎంతో చైతన్యం కల్గిస్తాడు.

**ఆధార గ్రంధాలు (References):**

1. ఆళ్వార్ స్వామి వట్టికోట, *ప్రజల* మనిషి, విశాలాంధ్ర పబ్లిక్ హౌజ్, హైదరాబాదు.500001.
(Aalvar Swamy vattikota, prajala manishi, Vishalandhra public house, Hyderabad, 500001).
2. శ్రీనివాస్ సంగిశెట్టి, వేణుగోపాల్ ఎన్, 2006, *తెలంగాణ వైతాళికుడు వట్టికోట ఆళ్వారు స్వామి సార్థక జీవనం,* కవిలే తెలంగాణ రీసెర్చ్ అండ్ రిఫరల్ హైదరాబాదు.
(Srinivas Sangishetty, Venugopal N, 2006, Telangana Vaithaalikudu Vattikota Aalvaaru Swamy Saarthaka jeevanam, kavile Telangana Research and Referral Hyderabad).
3. వరవరరావు, 1983, *తెలంగాణ విమోచనోద్యమం తెలుగు నవల,* సృజన హనుమకొండ,506001.
(Varavararao, 1983, Telangana Vimochanodhyamam telugu navala, Srujana Hanumakonda, 506001)

IJRSSH